
క్లుప్తంగా

చెరువు లీజు హక్కుల వేలం



మండవల్లి: మండవల్లిలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన 23 సర్వే నంబర్‌లో 12 ఎకరాల 52 సెంట్లు ఉన్న చేపల చెరువును ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం బహిరంగా వేలం నిర్వహించారు. మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద గుడివాడ దేవదాయ ధర్మాదాయ తనిఖీదారు. వి.సుధాకర్ పర్యవేక్షణలో ఆలయ చైర్మన్ కొల్లా కృష్ణ, ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు బహిరంగ వేలం జరిపారు. మండవల్లికి చెందిన గుడివాడ రాజేశ్వరి ఎకరం రూ.42 వేల చొప్పున మొత్తం రూ.5 లక్షల 38 వేల 360 ఏడాదికి చెల్లించేవిధంగా మూడేళ్ల కాలపరిమితికి వేలంలో దక్కించుకున్నారు. గతంలో కంటే రూ.63 వేల226 అధికంగా వచ్చినట్లు ఆలయ ఈఓ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



పామర్రు: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని అప్పుడే గ్రామాలు శాంతియుతంగా ఉంటాయని పామర్రు వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సోమేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అయ్యప్పలు వారి కుటుంబ సభ్యులతో ఆలయ కిక్కిరిసి పోయింది. మాగంటి నాని గురుస్వామి ఆధ్వర్యంలో 40 మంది అయ్యప్పలు 41 రోజులు అయ్యప్ప దీక్ష పూర్తి చేసి ఇరుముడులను వేసుకోవడం జరిగిందని అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, బీసీ సంఘ ముఖ్య నాయకులు కానోళ్ల దక్షిణామూర్తి ఇరుముడి కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు. అన్న సమారాధన చేశారు. శబరిమలై పయన మయ్యారు. ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, రైతు నాయకులు కూసం పెద వెంకటరెడ్డి, బొమ్మారెడ్డి మాధవరెడ్డి,కందుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: అయ్యప్ప పూజా కార్యక్రమం మండలంలోని గరికపర్రులో ఘనంగా జరిగింది. గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు వీరంకి కృష్ణారావు నివాసంలో బుధవారం అయ్యప్ప నామస్మరణ మార్మోగింది. వీరంకి పరశురాం గురుస్వామి ఆధ్వర్యంలో స్వర్ణకంకణ గ్రహీత కోసూరి శ్రీనివాసరావు అయ్యప్ప పూజ, భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. బోలెం కోటేశ్వరరావు, బయ్యవరపు దుర్గాప్రసాద్, మరీదు రాము, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్వాకల్చర్‌లో యాంటీ బయోటిక్స్‌ను తగ్గించాలి

నాక్సా సీఈఓ మనోజ్‌కుమార్

కోడూరు: ఆక్వాకల్చర్‌లో రైతులు యాంటీ బయోటిక్స్ వినియోగాన్ని తగ్గించాలని నాక్సా సీఈఓ టి.జె.మనోజ్‌కుమార్ అన్నారు. ఎంపెడా, నేషనల్ సెంటర్ ఫర్ సస్టెనబుల్ ఆక్వాకల్చర్ (నాక్సా) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మందపాకలలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్)పై ఆక్వా రైతులకు అవగాహన కల్పించారు. చేపలతో పాటు సముద్ర జీవుల్లో వ్యాధుల నివారణకు, చికిత్స చేయడానికి యాంటిబయోటిక్స్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నారని మనోజ్ కుమార్ అన్నారు. దీనిని నిరోధించడానికి రైతుల్లో చైతన్యం పెరగాలన్నారు. బయోసెక్యూరిటీ చర్యలు, మెరుగైన నీటి నాణ్యతను పాటిస్తే ఆక్వా సాగు లాభసాటిగా ఉంటుందన్నారు. దేశంలోని తీరప్రాంత జిల్లాల్లో 16 ప్రచార సదస్సులు నిర్వహిస్తామని, ఇందులో పది సదస్సులు మన రాష్ట్రంలోనే నిర్వహించనున్నట్లు మనోజ్ కుమార్ తెలిపారు. నాక్సా, ఎంపెడా ఆధ్వర్యంలో ఆక్వా రైతులకు అందిస్తున్న సబ్సిడీలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచి అద్దంకి శివప్రసాద్, ఎంపెడా డెప్యూటీ డైరెక్టర్ కె.శివరాజు, కేయూ ప్రొఫెసర్ సీహెచ్ సురేష్‌బాబు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఎం.సుధారాణి, సీఏఏ ఎం.రాంప్రసాద్, ఏడీఏ ఆర్.ప్రతిభ, ఎఫ్‌డీఓ వానపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు విక్టర్, పక్కన ఎంపీపీ పుష్పరాణి



మాట్లాడుతున్న ఎంపీపీ పెయ్యల ఆదాం



కపిలేశ్వరపురం-2లో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మండల పార్టీ నేత గణేష్



ముదినేపల్లి సచివాలయం వద్ద బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నాయకులు

జగన్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి

గుడివాడరూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. మండలంలోని వలివర్తిపాడు గ్రామ సచివాలయం వద్ద ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ వలివర్తిపాడు గ్రామానికి ప్రత్యక్ష, పరోక్షంగా ప్రభుత్వం రూ.18,68,24,199 కోట్లు కేటాయించిందన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, సచివాలయాల మండల కన్వీనర్ కారే జోసఫ్, పీఏసీఎస్ అధ్యక్షుడు చింతా శ్రీను, మాజీ సర్పంచ్ శాయిన నాగబాబు, మాజీ ఉపసర్పంచ్ కందవల్లి రవితేజ, సచివాలయ కన్వీనర్లు, ఎంపీడీవో అనగాని వెంకటరమణ, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రూ.18.83 కోట్లతో అభివృద్ధి పనులు

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో బుధవారం 'ఏపీకి జగనన్న ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామానికి సంబంధించి 5,403 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.16 కోట్ల 77 లక్షలు పైబడి, ఇక అభివృద్ధి పనులకు సంబంధించి రూ.2 కోట్ల 5 లక్షల 79 వేలు మొత్తం రూ.18 కోట్ల 83 లక్షల పైబడి నిధులు గ్రామానికి వెచ్చించిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, ఎంపీటీసీ వెన్నా ప్రభావతి, మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ కె.కుమార్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గూడపాటి వెంకటేశ్వరరావు, పరిమె అమృతబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు వెన్నా లాజరు, గూడపాటి ఇస్సాకు, మురళి పాల్గొన్నారు.

రూ.23.18 కోట్లతో అభివృద్ధి

పమిడిముక్కల: కపిలేశ్వరపురం-2లో ఏపీకి జగనే ఎందుకు కావాలి', పల్లెనిద్ర కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.డీబీటీ కింద రూ.16.49 కోట్లు, నాన్ డీబీటీ కింద రూ.6.69 కోట్లు కలిపి మొత్తం రూ.23.18 కోట్లు అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేసినట్లు వివరించారు. పార్టీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, సర్పంచ్ బుల్లా నాగమణి, ఎంపీటీసీలు మరీదు రాజ్యలక్ష్మి, కంచర్ల అంకకుమారి, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, సీడీసీ డైరెక్టర్ వీర్ల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు అజీజ్, ప్రసాద్, జరీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో ..



తోట్లవల్లూరులో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న రామ్మోహన్‌రెడ్డి, రాధిక

తోట్లవల్లూరు: తోట్లవల్లూరులో పల్లెనిద్ర, 'ఏపీకి జగనన్న ఎందుకు కావాలి' కార్యక్రమాలు బుధవారం సాయంత్రం జరిగాయి. స్థానిక గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ పెనుమత్స రాధిక ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, సచివాలయ కన్వీనర్ కిలారం రామకృష్ణ, ఆర్‌బీకే చైర్మన్ లంక శ్రీనివాసరావు, కన్జ్యూమర్ సొసైటీ చైర్మన్ రావులపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కానుకొల్లులో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమం బుధవారం జరిగింది. సర్పంచ్ నాగ దాసి థామస్, వైఎస్సార్ సీపీ నాయకులు చేబోయిన వీర్రాజు, మాజీ సర్పంచ్ పుట్టి సత్యనారాయణ, మెండా సురేష్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: అన్ని వర్గాల సంక్షేమానికి జగనన్నే తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి-1 సచివాలయ పరిధిలో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి'.కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. తొలుత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ నిమ్మగడ్డ కై కమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు మోట్రు ఏసుబాబు, నిమ్మగడ్డ భిక్షాలు, రమణ నాగరాజు, షేక్ గౌస్‌బేగ్, దివి సతీష్, వైస్ ఎంపీపీ చొప్పర్ల సునీత పాల్గొన్నారు.



పసుమర్రులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, పార్టీ నాయకులు



మోపర్రులో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గోగం సురేష్



బోర్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ, నాయకులు



కైకలూరులో మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణ

పసుమర్రు(పామర్రు): పామర్రు మండలంలోని పసుమర్రు సచివాలయం పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్ ' అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ మాట్లాడారు. గ్రామానికి సీఎం జగన్ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పనుల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా ఎంపీటీసీ పీ రత్నకుమారి, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, పార్టీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, ఎంపీడీవో వై రామకృష్ణ, గ్రామ కార్యదర్శి పద్మశ్రీ వేణి, స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మోపర్రు (పెదపారుపూడి): పేద ప్రజలకు సంక్షేమం మరింత అందాలంటే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. మండలంలోని మోపర్రు సచివాలయంలో 'ఏపీకి జగనన్న ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఎంపీపీ సచివాలయ పరిధిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు.

మోపర్రు(పెదపారుపూడి): మండలంలోని మోపర్రు సచివాలయం వద్ద 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఎంపీపీ గోగం సురేష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల వివరాలను చదివి వినిపించారు. జెండాను ఎగుర వేశారు. ఈవోపీఆర్డీ వి. శ్రీనివాసరావు, పార్టీ మండల కన్వీనర్ గోళ్ళ సోమేశ్వరరావు, మండల రైతు విభాగం కన్వీనర్ జాపల్లి శేఖర్, వైఎస్సార్ సీపీ నాయకులు చిగురుపాటి శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం లక్ష్యం

కలిదిండి: కోరుకొల్లు-1లో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి'. కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కోరుకొల్లు సచివాలయం-1 ద్వారా గ్రామ ప్రజలకు రూ.37.6 కోట్లు సంక్షేమ లబ్ధి అందిందని వివరించారు. సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించి, పార్టీ జెండాను ఎగరవేశారు. గ్రామంలో పర్యటించి బుక్‌లెట్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, కోరుకొల్లు పీఏసీఎస్ అధ్యక్షుడు అంకెం నరసయ్య, అధ్యక్షుడు చెన్నంశెట్టి సోమేశ్వరరావు, నున్న రామచంద్రరావు, చెన్నంశెట్టి కృష్ణ,మసిముక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మళ్లీ జగనే సీఎం కావాలి

కైకలూరు: సంక్షేమ పథకాల రథసారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. కైకలూరు సచివాలయం - 5కు సంబంధించి ' ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి'.. కార్యక్రమం వ్యవసాయ మార్కెట్ యార్డులో సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పార్టీ జెండా, సంక్షేమ పథకాల బోర్డును వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు అవిష్కరించారు. సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ 5వ సచివాలయం పరిధిలో రూ.35 కోట్ల 73 లక్షల 14 వేలతో ప్రత్యేక్ష, పరోక్ష పద్ధతిలో ప్రజలకు మేలు జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, తోట మహేష్, నిమ్మల సాయి, పంచాయతీ కార్యదర్శి శివన్నారాయణ పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్
- కోసూరులో గడప గడపకు మన ప్రభుత్వం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

కోసూరు(మొవ్వ): బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేసిన ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని కోసూరు సచివాలయ పరిధిలోని బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజాదరణ లభించింది. అధికారులు, వలంటీర్లు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ.. పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు ఏమేరకు లబ్ధి చేకూరుతుందో వివరించారు. గ్రామంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి, స్వాతంత్ర్య సమరయోదుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కై లే అనిల్ మాట్లాడుతూ కోట్లాది మంది అర్హులైన లబ్ధిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాలకు సంక్షేమ ఫలాలను అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్రామంలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు నీటి కుళాయిలు కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెనుమూడి రమేష్, ఎంపీటీసీ డొక్కు భూలక్ష్మి, సచివాలయ మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జీ సుధాప్రవీణ్, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యులు గోగినేని పెరుమాళ్ళు, వైస్ సర్పంచ్ దళపతి రావు శివరామకృష్ణం రాజు, గ్రామ కన్వీనర్ తూముకూరి సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ వీర కుమారి, నాయకులు డొక్కు కృష్ణ, కుక్కల హరీష్, చిందా లక్ష్మీనారాయణ రాజు, వేములమడ రాంబాబు, విజయరామరాజు, పెదపూడి బుజ్జి, డీ శ్రీనివాసరాజులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

తోట్లవల్లూరు: పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ మండలంలోని భద్రిరాజుపాలెం గ్రామానికి గురువారం విచ్చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. స్థానిక రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ప్రారంభిస్తారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నాలని వెంకటేశ్వరరెడ్డి కోరారు.

ఆకాశంలో మబ్బులు.. ఆందోళనలో రైతులు

పామర్రు: ఆకాశం మేఘావృతంగా ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత రెండు రోజులుగా ఆకాశం మబ్బులతో ఉండటం బుధవారం వర్షం కురవటంతో వరిపంట ఏమవుతుందో అనే ఆందోళనలో రైతులు ఉన్నారు. వాతావరణ శాఖ వర్షాలు ఇంకా రెండు రోజులు ఉంటాయని తెలపడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణ ప్రభావంతో వర్షాలు కురుస్తుండటంతో వరి పంట ఒరిగిపోయే ప్రమాదం ఉన్నదని రైతులు తెలుపుతున్నారు. దీనితో రైతులు మరింత కలవరపడుతున్నారు. వర్షాలు కురిస్తే ఆరుగాలం పండించిన వరి పంట పాడైపోతుందని భయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వరి పంట కోత దశలో ఉంది. ఈ దశలో వర్షాలు కురిస్తే పంట ఒరిగిపోతుంది. ముసురుగా ఉండటం వలన వరి కోతలను కూడా వాయిదా వేసుకుంటున్నారు. నేల వాలి పంట పూర్తిస్థాయిలో దెబ్బతినే ప్రమాదం ఉన్నదని తెలుపుతున్నారు. కష్ట పడి పండించిన పంట ఇంటి వరకు చేరుతుందా లేదా అనే సంశయంలో రైతులు ఉన్నారు.

పమిడిముక్కల: కారు మబ్బులు చూసి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మండలంలో 20 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. గత వారం రోజులుగా మండలంలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. వరికోత కొచ్చిన సమయంలో కురుస్తున్న వర్షాలు రైతులను కలవరానికి గురి చేస్తున్నాయి,యంత్రాలు, కూలీలతో వరికోతలు సాగుతున్నాయి. ఈదురుగాలులు, వర్షంతో పలు చోట్ల వరిపంట నేలవాలింది. వరికోతను వాయిదా వేసుకొన్నారు. ఈ దశలో వర్షం పంటలకు నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.



పామర్రులో దారులు తీసి కోతకు సిద్ధమైన వరి



కోతకోసి పనలపై ఉన్న వరిపంట

మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దు

సీఐ కిషోర్‌బాబు

పమిడిముక్కల: మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని, బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సీఐ కిషోర్‌బాబు విద్యార్థులకు సూచించారు. తాడంకి హైస్కూల్‌లో బుధవారం డ్రగ్స్ వాడకం వల్ల వచ్చే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పొగాకు ఉత్పత్తుల వల్ల సంవత్సరానికి 10 లక్షల మంది మరణిస్తున్నారని తెలిపారు. ఆడపిల్లలు జాగ్రత్తగా ఉండాలని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు. కొత్త వ్యక్తుల వల్ల హాని కలిగిన సందర్భంలో పాఠశాల యాజమాన్యానికి, తల్లిదండ్రులకు, పోలీసులకు వెంటనే తెలియజేయాలన్నారు. మత్తు పదార్థాలు అమ్ముతున్నా, సేవిస్తున్నా వారి వివరాలు పోలీసులకు తెలియజేసి డ్రగ్స్ మాఫియాను అరికట్టడానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్న సీఐ కిషోర్‌బాబు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

కైకలూరు: వదర్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన బుధవారం అందరినీ ఆకట్టుకుంది. ఎంపీపీ అడవి కృష్ణ ప్రదర్శనను ప్రారంభించారు. చిన్నారులు సంతమార్కెట్‌ను ఏర్పాటు చేసి వివిధ వేషధారణలతో కూరగాయలు విక్రయించారు. స్కూల్ లోపల 5వ తరగతి విద్యార్థిని పవిత్ర ప్రదర్శించిన గ్రామ సచివాలయ ప్రాజెకు ఆకట్టుకుంది. 5వ తరగతి తిమోతి, 3వ తరగతి శిరి ప్రదర్శించిన వర్షపు నీటి ప్రాజెక్టును తిలకించారు. హెచ్‌ఎం మారెళ్ళ రవిశంకర్‌ను ఎంపీపీ అభినందించారు. ఎంఈవోలు డి.రామారావు, వి.శ్రీనివాసరావు,తల్లిదండ్రులకమిటీచైర్‌పర్సన్‌యు. మంగ తాయారు, కాంప్లెక్స్ చైర్మన్ ఎన్.రాజేశ్వరి, ఉపాధ్యాయులు నాగిణి, లక్ష్మి, శ్యాంసుందర్, చిట్టిబాబు, విజయ్‌కుమార్, సీఆర్పీలు మంగయ్య, ఏస్సయ్య, శీతనపల్లి ఎంపీహెచ్‌వో శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



నమూనాను తిలకిస్తున్న ఎంపీపీ అడవి కృష్ణ

దండెమ్మకు ఎమ్మెల్యే పూజలు



పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

కోసూరు(మొవ్వ): కోసూరులోని శ్రీ మహాలక్ష్మి సమేత శ్రీ దండెమ్మ(గంగారమ్మ) దేవస్థానంలో జరుగుతున్న జాతరలో పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ పాల్గొన్నారు. వారం రోజులుగా జరుగుతున్న జాతరలో బుధవారం ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు జరిపిన ప్రత్యేక పూజాల్లో పాల్గొని రూ.5 వేలు పూజా కార్యక్రమాలకు చందాగా అందజేశారు. కోసూరు భజన సంఘం ఆధ్వర్యంలో 24 గంటల పాటు సాగు ఏకనామం, గంగానమ్మ, పోతురాజు జడకర్రలతో గ్రామోత్సవ కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు భక్తులు, పార్టీ నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వానపాముల(పెదపారుపూడి): మండలంలోని వానపాముల గ్రామంలోని ఆర్బీకేలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక పీఏసీఎస్ చైర్‌పర్సన్ పల్లా అరవింద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా అరవింద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న మద్దతు ధర పొందలాని కోరారు. ఈకార్యక్రమంలో వానపాముల, జమిదింటకుర్రు సర్పంచ్‌లు పాతూరి రమేష్, పుణకొల్లు శివరామప్రసాద్, పీఏసీఎస్ బ్యాంక్ కార్యదర్శి మోచర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ కానుకల లెక్కింపు



కలిదిండి: మండలంలో తాడినాడ గ్రామంలో సీతారాములు ఆలయ దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. గుడివాడ దేవదాయ శాఖ అధికారి వి.సుధాకర్ పర్యవేక్షణలో, ఆలయ చైర్మన్ అల్లూరి అచ్యుతరామరాజు, ధర్మకర్తల మండలి సమక్షంలో హుండీ లెక్కింపు జరిగినట్లు ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. స్వామి వారి ఆదాయం రూ.75,440 వచ్చినట్లు వివరించారు. పెనుమత్స రామకృష్ణంరాజు, పెనుమత్స మౌనిక, మారుబోయిన రేవతి, ఆలయ అర్చకులు కందాల శ్రీమన్నారాయణ చక్రవర్తి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు..

కోరుకొల్లులో పార్వతీ సమేత సోమేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. కార్తికమాసం సందర్భంగా స్వామివారికి లక్ష బిల్వార్చన, ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

25న లంకభూముల పట్టాల పంపిణీ

ఏర్పాట్లు పరిశీలించిన ఆర్డీవో రాజు

తోట్లవల్లూరు: లంకభూములు సాగు చేస్తున్న రైతులకు ఈ నెల 25న పట్టాలు పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉయ్యూరు ఆర్డీఓ డి.రాజు, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కుసుమకుమారితో కలిసి స్థానిక జెడ్పీ పాఠశాల క్రీడా మైదానాన్ని బుధవారం సందర్శించి పరిశీలించారు. పట్టాల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ రాజాబాబు, పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ ముఖ్యఅతిథులుగా విచ్చేయనున్నారు. వాతావరణం అనుకూలిస్తే లంకభూముల పట్టాల పంపిణీని భారీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నట్లు తహసీల్దార్ కుసుమ కుమారి తెలిపారు. దేవరపల్లి, చాగంటిపాడు, నార్త్‌వల్లూరు, సౌత్‌వల్లూరు, రొయ్యూరు గ్రామాలకు సంబంధించి 1421 ఎకరాలకుగాను 2891 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు.



గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ రాజు, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కుసుమకుమారి